# మహేశ్వరం మండలాన్ని పూర్తిగా ఫ్యూచర్ సిటీలో కలపాలి

## ఫ్యూచర్ సిటీలో మహేశ్వర మండలాన్ని కలపడానికి తీర్మానాలు చేసి మండల అభివృద్ధికి సహకరించాలని కోరిన జేఏసీ నాయకులు



**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య ముదిరాజ్** : ఫ్యూచర్ సిటీలో కేవలం కొన్ని గ్రామాలను మాత్రమే కలపకుండా మహేశ్వర మండలాన్ని పూర్తిగా విలీనం చేసి ఫ్యూచర్ సిటీలో కలిపేంత వరకు పోరాటం చేస్తామని ఫ్యూచర్ సిటీ జేఏసీ చైర్మన్ రఘుపతి, ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు కర్నాటి మనోహర్ నేత, జేఏసీ సభ్యులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, వర్కల యాదగిరి, గదగూటి మహేందర్ ముదిరాజ్, శ్రీహరి, సుదర్శన్ తదితరులు తెలిపారు. మహేశ్వరం మండల కేంద్రంలో ఫ్యూచర్ సిటీ జేఏసీ నాయకులు ఫ్యూచర్ సిటీలో మహేశ్వరం మండలం పూర్తి విలీనం కోరుతూ ఫ్యూచర్ సిటీలో కేవలం కొన్ని గ్రామాలను మాత్రమే కలపకుండా మహేశ్వర మండలాన్ని పూర్తిగా విలీనం చేసేలా భవిష్యత్తు కార్యాచరణ పై ప్రధాన ఎజెండాగా చర్చించారు. ఆ దిశగా పోరాటం చేయాలని కార్యాచరణకు రూపకల్పన చేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. చారిత్రాత్మకమైన మహేశ్వరం మండల ప్రాంతం అన్ని రంగాల్లో వెనకబడి ఉందన్నారు. మనలో ఐక్యత లోపం నిర్లక్ష్యం కారణంగా మన కళ్ళముందే మన ప్రాంతంలో ఉన్న వివిధ ప్రభుత్వ కార్యాలయాలను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. మన మహేశ్వరానికి అన్యాయం జరగబోతుందన్నారు. చారిత్రాత్మకమైన మహేశ్వరం మండల ప్రాంతం అన్ని రంగాల్లో వెనకబడి ఉన్నదని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలోని నేతలు వివిధ రాజకీయాల్లో అంచలంచెలుగా ఎదిగారన్నారు. మనలో ఐక్యత లేక పోవడంతో ఆయా రాజకీయ పార్టీలకు కొమ్ము కాస్తూ మన ప్రాంత అభివృద్ధిని చేసుకోలేక పోయామన్నారు. మన ప్రాంతంలో ఉన్న వివిధ కార్యాలయాలు ఇతర ప్రాంతాలకు తరలిస్తుంటే చూస్తూ ఊరుకుందామా అని ప్రశ్నించారు. భావితరాల భవిష్యత్తు కోసం, మన భవిష్యత్తు, మన పిల్లల భవిష్యత్తు, బాగుండాలంటే ఫ్యూచర్ సిటీలో మహేశ్వరం మండలాన్ని కలపాల్సిందే అన్నారు. మన ప్రాంత భవిష్యత్తు కోసం రాజకీయ జెండాలు పక్కన పెట్టి కేవలం ఫ్యూచర్ సిటీలో కలపడం కోసమే మన పోరాటం అని గుర్తుంచుకోవాలన్నారు. మహేశ్వరం మండల మనగడను కాపాడు కోవడానికి యుద్ధానికి శ్రీకారం చుట్టాలని నిర్ణయించామన్నారు. మండలంలోని అన్ని గ్రామాలను ఫ్యూచర్ సిటీలో కలిపేంత వరకు పోరాటం ఆపేది లేదన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఎంత వరకైనా పోరాటం చేస్తామని తెలిపారు. ప్రతి గ్రామంలో గ్రామ సభలు పెట్టండి తీర్మానాలు చేయండి. లేకపోతే చరిత్ర హీనులుగా మిగిలిపోతారన్నారు. అభివృద్ధి అడ్డుకుంటే పుట్టగతులు ఉండవన్నారు. ఐక్యమత్యంగా ఉండి పార్టీలకతీతంగా మన ప్రాంత అభివృద్ధికి సహకరించుకుందాం అన్నారు. చేతులు జోడించి నమస్కరించి చెబుతున్నాము గ్రామంలో ప్రతి సర్పంచ్ ప్రజలతో సమావేశాలు ఏర్పాటు చేసి ఫ్యూచర్ సిటీకి అనుకూలంగా తీర్మానాలు చేయించి ప్రభుత్వానికి పంపిద్దాం అని తెలిపారు. మహేశ్వరం మండలాన్ని పూర్తిగా ఫ్యూచర్ సిటీలో కలిపేందుకు సహకరించాలని కోరారు.

## పార్టీ ఏదైనా, ప్రభుత్వం ఏదున్నా ప్రజల కోసం పనిచేస్తా

# అభివృద్ధి విషయంలో రాజకీయాలు మాట్లాడను






### ప్రజా సమస్య పరిష్కారానికి కృతజ్ఞతగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి ఘన సత్కారం

**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య** ఎన్నికల అప్పుడే రాజకీయం ఎన్నికల తర్వాత అభివృద్ధే లక్ష్యం. పార్టీ ఏదైనా, ప్రభుత్వం ఏదున్నా ప్రజల కోసం పని చేస్తానని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలిపారు.

జీహెచ్ఎంసీ 60వ మీర్‌పేట్ డివిజన్ పరిధిలోని శ్రీరస్తు కన్వెన్షన్ హాల్‌లో సాయి సామ్రాట్ నగర్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ అభినందన సభలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే విచ్చేశారు. ఈ సందర్భంగా సాయి సామ్రాట్ నగర్ కాలనీ వాసులు, స్థానిక మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ని ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు.

మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ సాయి సామ్రాట్ నగర్ కాలనీలో ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న భూగర్భ డ్రైనేజీ ఔట్ లెట్ సమస్యను రూ.25 లక్షల నిధులతో శాశ్వతంగా పరిష్కరించినందుకు కాలనీ వాసుల తరపున ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో సబితా ఇంద్రారెడ్డి ఎల్లప్పుడూ ముందుంటారని కొనియాడారు. అనంతరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, ప్రజాప్రతినిధిగా తన బాధ్యతలో భాగంగా చేసిన అభివృద్ధి పనులకు ఇంత పెద్ద ఎత్తున సన్మానం చేయడం ఆనందంగా ఉందన్నారు. తెలంగాణ ఉద్యమ రథసారథి, మాజీ సీఎం కేసీఆర్ విజన్ తో పని చేశారన్నారు. కేసీఆర్ పుణ్యమా అంటూ చెరువులను బాగు చేసుకున్నామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పాలన వికేంద్రీకరణ చేసి అభివృద్ధిలో దూసుకు వెళ్లే విధంగా కార్యాచరణ రూపకల్పన చేస్తానని చెప్పి రెండున్నర సంవత్సరాలు అయినా కూడా ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. అభివృద్ధి పనులు చేయడం లేదన్నారు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మీర్ పేట మున్సిపల్ కార్పొరేషన్ లో రోడ్డు, డ్రైనేజీ అభివృద్ధి పనులకు విడుదలైన రూ. 50 కోట్ల ను వెనక్కి తీసుకున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా రూ.200 కోట్ల పైచిలుకు విడుదలైన అభివృద్ధి పనులను నిలిపివేశారు అన్నారు. రాబోయే ప్రభుత్వం మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమేనని మళ్లీ ఆ నిధులతో పాటు మరికొన్ని నిధులు కేటాయించి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో పయనింప చేస్తామన్నారు. హైటెక్ సిటీ ఎలా చెప్పుకుంటామో మహేశ్వరం నియోజకవర్గాన్ని హైటెక్ సిటీ లాగా మారుస్తానన్నారు. కాలనీలో వెళ్ళినప్పుడు రాజకీయాలు మాట్లాడను అన్నారు. చదువుకొని ఆలోచించగలిగే శక్తి గలవారు రాజకీయాలు మాట్లాడరని అభివృద్ధి కావాలని అడుగుతారని పేర్కొన్నారు. ప్రతి కుటుంబానికి 20 వేల లీటర్ల మంచి నీటిని ఉచితంగా ఇవ్వాలన్నారు. ఫ్యూచర్ సిటీ దేవుడెరుగు ఉన్న సిటీని అభివృద్ధి చేయాలన్నారు. బాలాపూర్ చౌరస్తా ట్రాఫిక్ నిలయంగా మారిందన్నారు. ఉదయం, సాయంత్రం ఈ రహదారిలో ప్రయాణించాలంటే విద్యార్థులు, ఉద్యోగస్తులు తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉంటే ఈపాటికి బాలాపూర్ చౌరస్తాలో ఫ్లైఓవర్ కట్టించే వాళ్ళమన్నారు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం రాగానే బాలాపూర్ చౌరస్తాలో ఫ్లై ఓవర్ ఏర్పాటు చేయిస్తానన్నారు. ట్రాఫిక్ సమస్యకు చెక్కు పెడతానని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన కాలనీ వాసులకు, మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ కి, మాజీ ఎంపీటీసీ ఎనుగుల అనిత యాదవ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సిద్దాల బీరప్ప మాట్లాడుతూ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పార్టీ సంబంధం లేకుండా నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ మౌలిక వసతులు కల్పనకు, ప్రజల సంక్షేమానికి పనిచేస్తారన్నారు. మన డివిజన్ లోనే ఏ రోడ్డు ఎక్కడ ఉన్నది అనే విషయం పూర్తిగా తెలియదు అలాంటిది మహేశ్వరం నియోజకవర్గంలో సరూర్ నగర్ , ఆర్కే పురం డివిజన్ లలో, బడంగ్ పేట్, నాదర్ గూల్,అల్మాస్ గూడ, మీర్ పేట్, జల్ పల్లి, తుక్కుగూడ ,మహేశ్వరం కందుకూరు ప్రాంతాలలో ఎక్కడ ఏ రోడ్డు ఉన్నది. ఏం జరుగుతున్నది అనేది తెలుస్తుందన్నారు. ఇంత జ్ఞాపక శక్తి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కలిగి ఉంటారన్నారు. సమస్య ఉన్నప్పుడు అందుబాటులో ఉండి నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేయిస్తారన్నారు. ప్రస్తుతం బీఆర్ఎస్ ప్రభుత్వం లేకున్నా బీ ఆర్ ఎస్ ప్రభుత్వం ఉన్నట్లే మనకు అనిపిస్తుంది అన్నారు. మన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఇంటి గురించి ఏమి ఆలోచిస్తుందో తెలియదు గానీ మన మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి నిరంతరం ఆలోచిస్తూనే ఉంటుంది అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికీ కృషి అభినందనీయం అన్నారు. అరకల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ చేవెళ్లలో అభివృద్ధి చేసింది మన మహేశ్వరం నియోజకవర్గాన్ని కూడా అభివృద్ధి చేస్తుందని మనం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని గెలిపించుకున్నామన్నారు. మన కాలనీలను అభివృద్ధి చేశారన్నారు. ఇతర జిల్లాల నుంచి వచ్చి ఇక్కడ సొంత ఇల్లు కట్టుకున్న వాళ్లు ఎస్ ఐ ఆర్ లో భాగంగా ఇక్కడే ఓటు హక్కును ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అభివృద్ధి చేసింది కాబట్టి మనం కూడా భవిష్యత్తులో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి ఓటు వేసి ఘన విజయం సాధించేలా పట్టుదల తో ఉందామన్నారు.

ఈ కార్యక్రమంలో నాయకులు అర్కల భూపాల్ రెడ్డి, దీప్లాల్ చౌహాన్, మాజీ కార్పొరేటర్ సిద్ధాల లావణ్య బీరప్ప, ధనలక్ష్మి రాజ్ కుమార్, సిద్ధల లార్డ్స్ బీరప్ప, మాదరి రమేశ్, లక్ష్మణ్ ముదిరాజ్, మాజీ అధ్యక్షుడు కామేష్ రెడ్డి, మాజీ మహిళా అధ్యక్షురాలు సునీత బాలరాజ్, మాజీ కోఆప్షన్ సభ్యులు రజాక్, మేకల యాదగిరి, సుర్విలత శేఖర్ గౌడ్, జ్ఞానేశ్వర్ చారి, పంతంగి మాధవి, లలిత జగన్, అబ్బనమోని గోపి యాదవ్, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సిరూర్ బాలరాజ్, శ్రీనివాస్ గుప్తా, రవిందర్ రెడ్డి, నాయకులు సిద్దాల భరత్, బొమ్మని సుదర్శన్, అవినాష్, కర్రే వెంకటేష్, పుప్పాల రామకృష్ణ,రామన్ యాదవ్, పుప్పాల చరణ్ ఉద్యమకారులు హనుమంతరావు మహిళా నాయకురాళ్ళు బిందు, నిర్మల, గీత, సరిత, పద్మ సాయి సామ్రాట్ నగర్ కాలనీ అధ్యక్షుడు దారాల మధు, సభ్యులు, కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బలోపేతం దిశగా బీ ఆర్ ఎస్

### హర్షగూడలో కాంగ్రెస్‌కు భారీ షాక్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో భారీ చేరికలు



**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య** పార్టీలో చేరిన వారు బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని , నాయకులకు, కార్యకర్తలకు సముచిత గుర్తింపు, స్థానం కల్పిస్తామని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గం జీహెచ్ఎంసీ 67వ మంఖాల్ డివిజన్ పరిధిలోని హర్షగూడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. మాజీ ఉపసర్పంచ్ రవి నాయక్ ఆధ్వర్యంలో సుమారు 50 మంది నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గులాబి కండువాలు కప్పి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రవి నాయక్ మాట్లాడుతూ మహేశ్వరం అభివృద్ధి సబితా ఇంద్రారెడ్డి నాయకత్వంలోనే సాధ్యమైందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని విమర్శిస్తూ, రాబోయేది మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమేనని విశ్వాసం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు సముచిత గుర్తింపు, స్థానం కల్పిస్తామని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ మళ్లీ బలోపేతం దిశగా అడుగులు వేస్తోందన్నారు. పార్టీకి పూర్వ వైభవం వస్తుందన్నారు. ప్రజల ఆశీస్సులతో మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధే లక్ష్యం బీఆర్ఎస్‌తోనే మహేశ్వరం భవిష్యత్ సాధ్యమని జై తెలంగాణ, జై జై తెలంగాణ, జై కేసీఆర్, జై సబితా ఇంద్రారెడ్డి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మాజీ అధ్యక్షుడు జిల్లెల లక్ష్మయ్య , నాయకులు వెంకట్ రాజిరెడ్డి, సామ్యూల్ రాజు, పార్టీలో జాయిన్ అయిన వారు మాజీ సర్పంచ్ లక్ష్మణ్, అజయ్, శ్రీనివాస్, జె రాజు , రవి, నరేందర్, జగన్, రమేష్, సురేష్, ఉమ్లా, సాయి గౌడ్, యాదయ్య గౌడ్, సతీష్, విజయ్ కుమార్, శ్రీను, గోవింద్, ఎస్టీ సెల్ అధ్యక్షులు లక్షనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాలు కల్పనకు ఎమ్మెల్యేకు వినతి పత్రాన్ని అందజేసిన వెంకటాద్రి నివాస్ ఫేస్ టు కాలనీ వాసులు

### వెంకటాద్రి నివాస్ కాలనీవాసుల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హామీ



**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య** మహేశ్వరం నియోజకవర్గం నాదర్‌గుల్ డివిజన్--57 పరిధిలోని నాదర్గుల్ గ్రామంలో గల వెంకటాద్రి నివాస్ ఫేస్ టు కాలనీ వాసులు మాజీ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ పన్నాల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న రోడ్ల సమస్యతో పాటు ఇతర మౌలిక సదుపాయాల అంశాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి వినతి పత్రాన్ని అందజేశారు. కాలనీ వాసులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించి, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తామని, సంబంధిత అధికారులతో మాట్లాడి కాలనీలో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకటాద్రి నివాస్ ఫేజ్--2 అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని ఘనంగా సత్కరించిన క్యారగారి శ్రీధర్,



**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య** రంగారెడ్డి జిల్లా పరిధిలోని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించి పూల మొక్కను రంగారెడ్డి జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ క్యారగారి శ్రీధర్ బహుకరించారు. ఈ సందర్భంగా క్యారగారి శ్రీధర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే తో గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు నూతన కమిటీలు ఏర్పాటు విషయంలో చర్చించామని తెలిపారు . ఈ కార్యక్రమంలో మీర్ పేట్ మున్సిపల్ మాజీ కార్పొరేటర్ గజ్జల రామచందర్ , కంటెస్టెడ్ కార్పొరేటర్ మదారి శ్రీనివాస్ , ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ మైత్రి ఆనంద్ , సీనియర్ నాయకులు మదారి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## అఖాడా లో విజయం సాధించిన మల్లెల మహేందర్



**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య** అల్ యాఫై రెజ్లింగ్ క్లబ్ (హసన్ పహెల్వాన్ అఖాడా) ఆధ్వర్యంలో నిర్వహించిన రెజ్లింగ్ పోటీలలో 65--70 కిలోల విభాగంలో విజేతగా నిలిచి ప్రతిభ కనబరిచిన మల్లెల మహేందర్ ని మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ మహేందర్ కృషి, పట్టుదల క్రీడా నైపుణ్యాన్ని ప్రశంసిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి మహేశ్వరం నియోజకవర్గానికి, తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## పెరుగుతున్న ధరల కారణంగా పేద, మధ్యతరగతి కుటుంబాలు ఏం కొనేటట్టు లేదు, ఏం తినేటట్టు లేదు



**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య** అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ముడి చమురు ధరలు నిరంతరం పెరగడంతో పెరుగుతున్న నిత్యావసర వస్తువులు, సామాన్యులపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందనీ బీఆర్ఎస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ మాజీ కార్యదర్శి సామ మహేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ స్థానిక మార్కెట్లలో నిత్యావసరాలు, ధరలు భగ్గుమంటున్నాయన్నారు కూరగాయల ధరలు ఆకాశాన్నంటడం వంటి పరిణామాలు సామాన్యుడి బడ్జెట్‌ను తలకిందులు చేస్తున్నాయన్నారు. వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్, పాలు మందుల ధరలు నిరంతరం పెరుగుతూ ఉండటం వల్ల మధ్యతరగతి, పేద కుటుంబాల జీవనం దుర్భరంగా మారుతోందని తెలిపారు. టీ అమ్ముకునే చిన్న షాపులు హోటల్స్ ఉపయోగించే కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర ప్రస్తుతం 3800 నుంచి 4 వేల వరకు పెంచడం ఆందోళన కలిగించే విషయమన్నారు. గ్యాస్ ధరల పెరుగుదల ప్రభావం నేరుగా ప్రజలపై పడుతుందన్నారు. గతంలో రూ.10-12 కి లభించే ఒక్క కప్పు చాయ్ ఇప్పుడు రూ.20, 25 కి చేరింది. అలాగే ఒక ఇడ్లీ వడ దోశ వంటి సాధారణ టిఫిన్ ధరలు కూడా రూ 40 నుంచి 80 వరకు పెరిగాయన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతో ప్రజల నడ్డి విరగొడుతున్నారన్నారు. ప్రతిరోజు బయట టీ, టిఫిన్ పై ఆధారపడే కార్మికులు ఉద్యోగులు, విద్యార్థులు ధరల పెరుగుదలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేస్తే ఎలా అని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి కమర్షియల్ గ్యాస్ ధరలను నియంత్రించేందుకు చిన్న వ్యాపారులకు ఉపశమనం కలిగించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని లేకపోతే పెరుగుతున్న ధరలు ప్రజల జీవనాన్ని మరింత సంక్షేమంలోకి నెట్టే ప్రమాదం ఉందని మండిపడ్డారు. గ్యాస్, డీజిల్ ,పెట్రోల్ పై పెంచిన ధరలు వెంటనే తగ్గించాలని సామ మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.

